# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలి..

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పీడీ పురుషోత్తం....



**మహబూబాబాద్ ఆగస్టు 25(ప్రభాత గమనం):** ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని పురుషోత్తం అన్నారు.రైతుల పంట రుణాలు, విద్యా రుణాలు, ఎస్‌హెచ్‌జీ రుణాలు, ఇతర అంశాలపై కలెక్టర్ మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకర్లతో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, దానికి సంబంధించిన పురోగతి తదితర అంశాలను లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా వార్షిక రుణ ప్రణాళిక వివిధ రంగాలకు సంబంధించి రూ 5816.90 కోట్ల లక్ష్యంగా నిర్ణయించగా జూన్ 2026, నాటికి ( 1586.20 కోట్లు) 27.27 శాతం వివిధ రుణసహాయం అందించినట్లు తెలిపారు. రైతులకు రుణ లక్ష్యాలు చేరుకోవడంలో మరింత పురోగతి సాధించాల్సి ఉందన్నారు.నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పాటునిచ్చే ప్రణాలికలు ఉంటే వాటిని పరిశీలించాలని, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు బ్యాంకర్లు ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు. అదేవిధంగా ముద్ర లోన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆసక్తి ఉన్న వారికి సోలార్ ప్లాంట్ నిర్మాణానికి, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కొరకు సబ్సీడీ పొందే విధంగా లోన్లు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్,తదితర పథకాల ద్వారా ప్రయోజనం కోసం కృషి చేయాలని కోరారు.అనంతరం గ్రామీణ ప్రాంతాలలో ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక అవగాహన పెంపొందించడం కోసం జిల్లాలో అవగాహన సదస్సుకు సంబంధించి పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సి ఎఫ్ సి ఎం .వేణు, షరీఫ్ లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆర్బిఐ ఎల్డివో యు.యశ్వంత్ సాయి, యూబీఐ డీజీఎం జి.కమలాకర్,ఎల్‌డీఎం కె.యాదగిరి,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు,డీఈవో విజయ్ చంద్ర, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు,డిఐసి శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్,డి. హెచ్.ఎస్.ఓ, మరియన్న, మెప్మా పీడీ విజయ, డిఏఓ , వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక బృందాల సభ్యులు అన్ని రంగాలలో ముందుండాలి....

- పరిశ్రమలు, ఉద్యానవన, బ్యాంకింగ్ శాఖలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు....
- మహిళా సంఘాలు, ఆర్థిక పురోగతికి ప్రత్యామ్నాయ నూతన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు...
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్...

**మహబూబాబాద్ ఆగస్టు 25(ప్రభాత గమనం):**గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు, రైతులు ఉద్యానవన సాంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ, ఉద్యానవన శాఖ, బ్యాంకింగ్ సెక్టార్లతో కలిసి మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు అవగాహన కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి గ్రామంలోనూ రైతులు, మహిళా సంఘాలకు ఆయిల్ పామ్ సాగుపై సమగ్ర అవగాహన కల్పించాలి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి, స్థిరమైన రాబడినిచ్చే ఆయిల్ పామ్ లాభదాయకమైన పంటగా మారనుందని తెలిపారు.సాంప్రదాయ పంటల స్థానంలో డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలు, కూరగాయలు, పండ్లు, పువ్వుల, ముల్బరీ (పట్టుసాగు) వంటి హార్టికల్చర్ పంటల వైపు మళ్లడం ద్వారా రైతులకు, మహిళలకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు.మహిళా సంఘాల సభ్యులు అదనపు ఆదాయం కోసం పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి ఆధునిక వ్యాపార ఉపాధి అవకాశాలను చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రచార కార్యక్రమాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రాచుర్యంలోకి తెచ్చి, గ్రామీణాభివృద్ధికి బాటలు వేయాలని,స్వయం సహాయక సంఘాల సభ్యులు వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు మరియు వాణిజ్య పంటల వైపు అడుగులు వేయాలిమహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు వాణిజ్య కార్యకలాపాలు, పారిశ్రామిక కార్యకలాపాలు మరియు వాణిజ్య పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా అధికారులు హాజరై మహిళా సంఘాల సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపు, రుణాల వినియోగం, చిన్న వ్యాపారాల నిర్వహణలో మంచి అనుభవాన్ని సాధించారని తెలిపారు. ఇకపై సంప్రదాయ చిన్న వ్యాపారాలకు పరిమితం కాకుండా వాణిజ్య కార్యకలాపాలు, సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్ యూనిట్లు, సేవా రంగం వంటి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.మహిళా సంఘాలు సమూహంగా ముందుకు వచ్చి ఆహార ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మిల్లింగ్, పశుపోషణ, పాల ఉత్పత్తులు, హస్తకళలు, వస్త్ర తయారీ, ఇతర సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని అధికారులు వివరించారు. ఇందుకు ప్రభుత్వం, బ్యాంకులు, నాబార్డ్ సంబంధిత శాఖల ద్వారా అందుబాటులో ఉన్న రుణాలు,సబ్సిడీలు,శిక్షణ మరియు ఇతర ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,హాస్పటల్ సెక్టార్లో ఉపాధి అవకాశాలు, నూతనంగా మార్కెట్లో వచ్చే కొత్త వ్యాపారాలు చేయాలని సూచించారు.అలాగే రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయలు, పండ్లు, సుగంధ ద్రవ్యాలు మరియు ఇతర అధిక విలువ కలిగిన పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు. మార్కెట్ అవసరాలను ముందుగానే తెలుసుకుని పంటల ఎంపిక, ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్‌ను సమన్వయంతో చేపట్టడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు.జిఎం డిఐసి ఆధ్వర్యంలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు సంబంధించిన ప్రాజెక్టు తయారీ, రుణ సౌకర్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు అవసరమైన మార్గదర్శకత్వంపై అవగాహన కల్పించారు. ఎల్డిఎం మరియు నాబార్డ్ అధికారులు బ్యాంకు రుణాలు, క్రెడిట్ సౌకర్యాలు, ఆర్థిక నిర్వహణ మరియు సంఘాల ద్వారా చేపట్టగల కార్యకలాపాలపై వివరించారు. ఉద్యానవన శాఖ అధికారులు వాణిజ్య మరియు ఉద్యాన పంటల సాగు, సాంకేతికత, మార్కెటింగ్ అవకాశాలపై సూచనలు అందించారు. మహిళలు "పొదుపు నుంచి పెట్టుబడి వైపు, చిన్న వ్యాపారం నుంచి పెద్ద వ్యాపారం వైపు" ముందుకు సాగుతూ కుటుంబ ఆదాయాన్ని పెంచడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను సృష్టించాలని అధికారులు పిలుపునిచ్చారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న నూతన వ్యాపారాలు నడుస్తున్న వ్యాపారాల గురించి వచ్చిన మహిళా సంఘాల సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియపరచి తగు సూచనలు సలహాలు జారీ చేశారు.మష్రూమ్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సహకారం అందించాలని దంతాలపల్లి మహిళా సంఘాల సభ్యులు కోరగా అందుకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, ఉద్యాన వన శాఖ అధికారి జి.మరియన్నా,లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి,నాబార్డ్ జీఎం,డిపిఎం శ్రీకాంత్, మహిళా సంఘాల ప్రతినిధులు స్వరూప, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం ఒక సామాజిక బాధ్యత...

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్...
- జర్నలిస్టులు, పిల్లలు, అధికారులతో కలిసి మొక్క నాటిన జిల్లా కలెక్టర్..



**మహబూబాబాద్ ఆగస్టు 25(ప్రభాత గమనం):**
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అటవీశాఖ అధికారి బి.లావణ్య తో కలిసి ఈదులపూసపల్లి లేక్ వ్యూ నేచర్ పార్క్, చెరువు ప్రాంతంలో కలిసి మొక్క నాటి, నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి విస్తృతంగా మొక్కలు నాటడమే ఏకైక మార్గమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు ప్రతి శాఖకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు.కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా, వాటికి ట్రీ-గార్డులు ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా నీరు పోసి కాపాడే బాధ్యతను సంబంధిత అధికారులు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రహదారుల ఇరువైపులా నాటిన మొక్కల ఎదుగుదలను ఎప్పటికప్పుడు జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ప్రాంగణంలో లేదా పరిసరాల్లో కనీసం ఒక మొక్క నాటి, దానిని దత్తత తీసుకున్నట్లుగా సంరక్షించాలని ప్రజలను కోరారు.పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి శుభకార్యాల సందర్భంగా జ్ఞాపకంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. అడవుల విస్తీర్ణాన్ని పెంచడం, పచ్చదనాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని గ్రహించి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు.వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు.జిల్లా లక్ష్యం 43. లక్షల 51 వేలు వివిధ విభాగాలకు చెందిన వారి వారి లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం నందనవనం పార్క్ ను సందర్శించి వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి ఏ. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వినోద్, ఎఫ్ ఆర్ ఓ సురేష్, మహబూబాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ జ్యోతి, మహబూబాబాద్ తాహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక కౌన్సిలర్, మీడియా ప్రతినిధులు, పాటశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గార్ల మండలంలో 'మున్నేరు' కలకలం:

## మోసపూరిత సంతకాలతో నీటి తరలింపు కుట్ర?

- మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ పేరుతో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యవహారం
- రహస్య సంతకాల సేకరణను అడ్డుకోవాలని రైతాంగానికి పిలుపు
- బయ్యారం, గార్ల చెరువులను నింపి సాగు, తాగునీరు అందించాలని డిమాండ్
- మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ నాయకులు శీలంశెట్టి రమేష్ హెచ్చరిక

**గార్ల, ఆగస్టు 25 (ప్రభాత గమనం):**గార్ల మండల రైతాంగానికి జీవనాధారమైనమున్నేరు ప్రవాహాన్ని పక్కదారి పట్టించేందుకు తెరవెనుక పెద్ద ఎత్తున కుట్ర సాగుతోందన్నఆరోపణలు స్థానికంగాతీవ్రసంచలనం సృష్టిస్తున్నాయి. అధికారుల పేర్లు వాడుకుంటూ, తప్పుడు హామీలతో అమాయకరైతుల నుండి రహస్యంగా సంతకాలు సేకరిస్తున్న వ్యవహారంబహిర్గతమవ్వడంతో గార్ల, బయ్యారం మండలాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.?ఈ అంశంపైబిఆర్ఎస్‌పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ రైతులకు, గ్రామ పెద్దలకు మరియు అధికారులకు ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. 'మున్నేరు - పాలేరు లింక్ కెనాల్' పేరుతో స్థానిక సహజ వనరులను పాలేరు వైపు తరలించేందుకు కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రులు సంతకాల సేకరణకు దిగుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఇప్పటికే పది మంది సంతకాలు చేశారు, మీరే ఆలస్యం చేస్తున్నారు" అని నమ్మబలుకుతూ రైతులను మభ్యపెడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ రకమైన మోసపూరిత సంతకాల సేకరణ చెల్లదని, ఇది గార్ల మండల రైతుల గొంతుకోసే చర్యేనని స్పష్టం చేశారు. ఎల్ నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వర్షాభావం నెలకొన్నప్పటికీ ప్రస్తుతం ప్రవహిస్తున్న మున్నేరు నీటిని తరలిస్తే భూగర్భ జలాలు ఇంకిపోయి, బోర్లన్నీ ఎండిపోయి భవిష్యత్తులో తాగునీటికి కూడా కటకటలాడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మున్నేరు నీటిని ఇతర ప్రాంతాలకు పక్కదారి పట్టించే ఆలోచనను విరమించుకుని, ఆ నీటితో బయ్యారం మరియు గార్ల పెద్ద చెరువులను పూర్తిగా నింపాలని డిమాండ్ చేశారు. దీని ద్వారా గార్ల, బయ్యారం మండలాల్లోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడంతో పాటు స్థానిక తాగునీటి వ్యవస్థను శాశ్వతంగా కాపాడుకోవచ్చని సూచించారు.గార్ల మండల సమస్త రైతాంగం కులాలు, రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. మోసపూరిత మాటలతో సంతకాల కోసం వచ్చే వ్యక్తులను నిలదీసి, వారి ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మన ప్రాంత నీటి వనరులను కాపాడుకోకపోతే రాబోయే తరాలు మనల్ని క్షమించవని, మున్నేరు నీటిపై మొదటి హక్కు స్థానిక రైతులదేనని స్పష్టం చేశారు.



# మంత్రి కొండా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ నిర్ణయం....

**హైదరాబాద్ ఆగస్టు 25(ప్రభాత గమనం)**మంత్రి కొండా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ నిర్ణయం. చిన్నారెడ్డిని సైతం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ పది నుంచి తొలగించాలని ఫిక్స్ఇద్దరిపై నివేదిక సిద్ధం చేసి.. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు ఇచ్చిన క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ సిఫారసు చేసిన కమిటీ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చర్యలకు కారణాల్ని మల్లు రవి వివరించారు

# మహాదేవ అగ్రో ఇండస్ట్రీస్‌పై క్రిమినల్ కేసు

## – రూ. 6.46 కోట్ల సిఎంఆర్ ధాన్యం మాయం...!



కేసముద్రం,ఆగస్టు 25 (ప్రభాత గమనం):ప్రభుత్వ ధాన్యం మాయం చేసిన రైస్ మిల్లర్లపై తెలంగాణ ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ చేపట్టిన “మిషన్ కే-100” ఉక్కుపాదం మోపుతోంది. ఖరీఫ్ 2023-24 సీజన్‌కు చెందిన కస్టమ్ మిల్లింగ్ రైస్ సిఎంఆర్ కేటాయింపుల్లో భారీ అక్రమాలకు పాల్పడిన కేసముద్రం మండలంలోని ‘మహాదేవ అగ్రో ఇండస్ట్రీస్’ పై మంగళవారం కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది.వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, మహబూబాబాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా సదరు మిల్లులో నిర్వహించిన భౌతిక తనిఖీల్లో ఈ దిగ్భ్రాంతికర విషయం వెలుగుచూసింది.ఖరీఫ్ 2023-24 సీజన్‌కు గానూ పౌర సరఫరాల సంస్థ మహాదేవ అగ్రో ఇండస్ట్రీస్‌కు మొత్తం 2,783.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించింది. ఇందులో మిల్లర్ ఇప్పటివరకు 1,196.366 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి అప్పగించారు.నియమావళి ప్రకారం మిల్లు ప్రాంగణంలో ఇంకా 1,586.714 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉండాలి.అయితే అధికారులు మిల్లును క్షేత్రస్థాయిలో పరిశీలించగా ఒక్క గింజ కూడా లభ్యం కాలేదు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. పక్కదారి పట్టిన ఈ ధాన్యం విలువ రూ. 6,46,89,029 (ఆరు కోట్ల నలభై ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఇరవై తొమ్మిది రూపాయలు) గా లెక్కగట్టారు.ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి భారీగా నిధులు కాజేసినట్లు స్పష్టమవ్వడంతో, అధికారుల ఫిర్యాదు మేరకు కేసముద్రం పోలీసులు సదరు మిల్లు యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.”ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, మిషన్ కే-100 ద్వారా ప్రతి గింజనూ, ప్రభుత్వానికి రావలసిన సొంత బకాయిలను పైసాతో సహా రికవరీ చేస్తామని చెప్పారు.డిఫాల్ట్ అయిన మిల్లర్ల ఆస్తులను జప్తు చేసేందుకు కూడా వెనకాడమని తనిఖీల్లో పాల్గొన్న విజిలెన్స్, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యం: ఎంపిడీవో క్రాంతి....

- నారాయణపురంలో ఘనంగా ‘వనమహోత్సవం’ కార్యక్రమం....
- మొక్కలు నాటిన ఎంపిడీవో, సర్పంచ్ యమున సుమన్ నాయక్.....
- గ్రామాన్ని హరితమయంగా తీర్చిదిద్దాలని ప్రజలకు పిలుపు....




కసముద్రం, ఆగష్టు 25 (ప్రభాత గమనం):

భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడమే మనం చేసే అతిపెద్ద సేవ అని ఎంపిడీవో క్రాంతి పిలుపునిచ్చారు.?మంగళవారం నాడు స్థానిక నారాయణపురం గ్రామంలో ‘వనమహోత్సవం’ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యమున సుమన్ నాయక్‌తో కలిసి ఎంపిడీవో క్రాంతి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ప్రాంగణం, గ్రామంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా మొక్కలు నాటారు.?ఈ సందర్భంగా ఎంపిడీవో క్రాంతి మాట్లాడుతూ... భూతాపం (గ్లోబల్ వార్మింగ్) పెరుగుతున్న నేపథ్యంలో అడవుల శాతం పెరగడం చాలా అవసరమని పేర్కొన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని చెట్లుగా మారేంత వరకు సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి పౌరుడు తీసుకోవాలని సూచించారు. “మొక్కలు నాటండి-పర్యావరణాన్ని కాపాడండి” అనే నినాదం ప్రతి ఇంటికీ చేరాలని ఆకాంక్షించారు.?సర్పంచ్ యమున సుమన్ నాయక్ మాట్లాడుతూ... నారాయణపురం గ్రామాన్ని హరిత గ్రామాలుగా, ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. పంచాయతీ ఆధ్వర్యంలో వీధి వీధినా మొక్కలు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ హరిత యజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరారు.? ఈ కార్యక్రమంలో ఏపీవో యాకాంబరం, మాజీ సర్పంచ్ ఉకంటి సారంగ రెడ్డి, ఉప సర్పంచ్ గుగులోత్ లచ్చు,వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్, పోగులకొండ అశోక్, పంచాయతీ కార్యదర్శి మంద చంద్రయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, వివో అధ్యక్షురాలు కొయగూరి అనిత, అంగన్వాడి టీచర్స్ ఎడవెల్లి జ్యోతి, గుగులోత్ సునీత, గ్రామస్తులు ఎడవెల్లి వెంకట్ రెడ్డి, అన్నారపు యాదగిరి, రూపిరెడ్డి అశోక్ రెడ్డి, సుంకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుగులోత్ కిషన్, పోలేపాక మల్లయ్య,సొంటి రెడ్డి పద్మ,ముచ్చసులోచన సుంకిరెడ్డి సుజాత,బొబ్బాల స్వప్న, పోలేపాక ఈశ్వరి, జిపి సిబ్బంది పందుల మధు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం 16వ వార్డులో సీసీ రోడ్డు వేయాలి ...

- సీపీఎం ధర్నా...
- తాగునీటి నల్లాల సౌకర్యం కల్పించాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి....

కేసముద్రం, ఆగస్టు 25 (ప్రభాత గమనం):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం టౌన్ కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ.. వార్డులోని సింగారపు అనిల్ ఇంటి పక్క నుంచి పాత పోలీస్ స్టేషన్ చైతన్య నగర్‌కు వెళ్లే రహదారి తీవ్ర అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే రోడ్డంతా గుంతలమయమై, కనీసం నడవలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. గతంలో ఈ సమస్యపై పాలకులు, అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా ‘ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం’ స్పందించి, ప్రజల సౌకర్యార్థం వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు తాగునీటి నల్లాల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, వర్షాకాలం దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు, మురికి కాలువల వెంబడి దోమల నివారణ మందు పిచికారీ (ఫాగింగ్) చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకుడు చాగంటి కిషన్, కాలనీవాసులు నీరుడు పద్మ, వల్లందాస్ సుదర్శన్, ఇసంపల్లి డేవిడ్ రాజ్, సోమనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి సమస్యలపై సీఎం రేవంత్ నిర్లక్ష్యం...

- డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకుల వినతిపత్రం...
- ఎన్. రాంచందర్ రావు నిరాహార దీక్షకు కేసముద్రం బీజేపీ మండల శాఖ సంపూర్ణ మద్దతు...
- రెండో రోజు వినూత్న నిరసన తెలిపిన నాయకులు...



కేసముద్రం, ఆగస్టు 25 (ప్రభాత గమనం):

తెలంగాణలో విద్యార్థులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వైఫల్యం చెందారని బీజేపీ కేసముద్రం మండల శాఖ తీవ్రంగా మండిపడింది. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు మద్దతుగా మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వినూత్న నిరసన నిర్వహించారు.మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ నేతృత్వంలో పార్టీ నాయకులు స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని రాజ్యాంగ నిర్మాతను ప్రార్థించారు.ఈ సందర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని విమర్శించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్ని నిరసనలు తెలిపినా సీఎం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, ముదిరెడ్డి మురళీధర్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, శీలం శ్రీనివాస్, బానోత్ సంపత్, బానోత్ యాకూబ్, ఎలుబోయిన కరుణాకర్, చిత్తూజు చక్రధర్, కొండ్రెడ్డి వీరారెడ్డి, వల్లందాస్ నగేష్, వేల్పుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.